GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 7 | సంచిక : 233 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 16-02-2025 | పేజీలు : 3


## శీష్ మహల్‌పై విచారణకు కేంద్రం ఆదేశం

**-పునరుద్ధరణలో భారీ అవకతవకలు**



**టీ మీడియా, ఫిబ్రవరి 15 ,న్యూఢిల్లీ :** ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అరవింద్ కేజ్రీవాల్ అధికారిక నివాసం శీష్‌మహల్ పునరుద్ధరణలో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. శీష్‌మహల్ పునరుద్ధరణకు పెట్టిన ఖర్చులపై సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సివిసి) దర్యాప్తుకు ఆదేశించింది. పునరుద్ధరణ పనులకు సంబంధించి సమగ్ర విచారణ జరపాలని కేంద్ర పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సిపిడబ్ల్యుడి)ని సివిసి కోరింది. సిపిడబ్ల్యుడి నివేదిక సమర్పించడంతో ఫిబ్రవరి 13న సివిసి విచారణకు ఆదేశించింది.కాగా, ఢిల్లీ సిఎం అధికార నివాసాన్ని దాదాపు రూ. 80 కోట్ల ప్రజాధనంతో మరమ్మత్తు చేపట్టినట్లు బిజెపి నేత విజేందర్ గుప్తా గతేడాది అక్టోబర్‌లో సివిసికి ఫిర్యాదుకు చేశారు. శీష్ మహల్‌ని ఆధునీకరించడంలో భాగంగా టాయిలెట్‌లో గోల్డెన్ కమోడ్, స్విమ్మింగ్‌పూల్, మినీ బార్ వంటివి ఏర్పాటు చేసుకున్నారని గుప్తా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ బంగ్లాను ఆధునీకరించడంలో భారీగా అవకతవకలు జరిగాయని బిజెపి నేతలు విమర్శించారు. ఇక ఈ అంశాన్నే ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బిజెపి ప్రచారాస్త్రంగా ఉపయోగించుకుని ఘన విజయం సాధించింది.

## మంచిగా ఆలోచిస్తే...
# రాష్ట్రానికి తిరుగులేదు
### కందుకూరులో సీఎం చంద్రబాబు పర్యటన



**టీ మీడియా, ఫిబ్రవరి 15,నెల్లూరు :** ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామని, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా కందుకూరులో చంద్రబాబు పర్యటించారు. కందుకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం, దూబగుంటలో గ్రామస్థులతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే: కందుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో స్టాళ్లను పరిశీలించిన సీఎం, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. వేస్ట్ టు వెల్త్ అనేది తన నినాదమని ముఖ్యమంత్రి అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, క్రిమిసంహారక మందులు వాడిన ఆహారం తినాల్సి వస్తుందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రజలతో సీఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు.

నెలలో ఒక్కరోజు కేటాయించండి: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగం కావాలని మీ దగ్గరికి వచ్చానన్న సీఎం, స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామన్న సీఎం, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలని కోరారు. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదని స్పష్టం చేశారు.చెత్తను పునర్వినియోగం చేసేందుకు: నేరస్తుల పట్ల కఠినంగా ఉంటామని, ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టమని హెచ్చరించారు. గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. పట్టణాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందని, అక్టోబర్ 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్‌శాఖకు అప్పగించామని గుర్తు చేశారు. చెత్తను పునర్వినియోగం చేసేందుకు కృషి చేస్తున్నామన్న చంద్రబాబు, చెత్త నుంచి సంపద సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు యత్నిస్తున్నామని చెప్పారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్: ప్రతినెల పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నామన్న సీఎం, ఏడాదికి రూ.33 వేల కోట్లు పింఛన్ల రూపంలో ఇస్తున్నామని వెల్లడించారు. ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.సంక్షేమాన్ని పరుగులు పెట్టించాలనే సంకల్పం ఉన్నా: ప్రజల్లో ఉత్సాహం చూస్తే తనకు ఎక్కడ లేని ధైర్యం వస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందించడమే తన లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పు చేసిందని, వాటికి అసలు, వడ్డీలు కట్టాలని తెలిపారు. అప్పులు చెల్లించాలని కొందరు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్నారన్న చంద్రబాబు, తమ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే అభివృద్ధిని పరుగులు పెట్టించామని చెప్పారు. సంక్షేమాన్ని పరుగులు పెట్టించాలనే సంకల్పం ఉన్నా ఖజానా ఖాళీగా ఉందని అన్నారు.పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నాం: గత ప్రభుత్వం రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చేందుకు మట్టి కూడా వేయలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వం రాగానే రోడ్ల మరమ్మతులకు రూ.1600 కోట్లు కేటాయించామని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నామని, వినూత్నమైన ఆలోచనలతో ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. అంతకుముందు కందుకూరు చేరుకున్న సీఎంకు మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వాగతం పలికారు.

## ముగ్గురు మంత్రులున్నా..
## అభివృద్ధి శూన్యం: ఎమ్మెల్సీ కవిత



**టీ మీడియా, ఫిబ్రవరి 15 ,ఖమ్మం :** ఎరుకే ముగ్గురు మంత్రులున్నారని అభివృద్ధిలో మాత్రం వీరు చేసిందేమీ లేదని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఖమ్మంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవాలాల్ జయంతి వేడుకలు అధికారికంగా జరుగుతుండటం కేసీఆర్ చలవేనని చెప్పారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు.కేసీఆర్ రాకముందు పేద ఇంటి ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే ఎంతో ఇబ్బంది పడేవారని కేసీఆర్ వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లను సులభతరం చేశారని చెప్పారు. అభివృద్ధి చేయలేని ఈ ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని అన్నారు. ప్రజల అంచనాలకు మించి కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందని చెప్పారు.టీడీపీ, బీజేపీ పొత్తులో ఉండటం వల్ల ఏపీకి అన్ని అనుమతులు వస్తున్నాయని కవిత అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ కు అనుమతి వస్తే తెలంగాణకు చాలా నష్టమని చెప్పారు. కేంద్రం అనుమతి లేకుండానే ఏపీలో ప్రాజెక్టులు కడుతున్నారన్నారు. కళ్ల ముందే నీళ్లు వెళ్లిపోతున్నా సీఎం సొంత జిల్లాలో ఒక్క తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని విమర్శించారు. పోలవం ఏడు మండలాల కోసం తాము ఎంతో పోరాటం చేశామని చెప్పారు.

## ప్రేమ ఉంటే మోడీ కూడా
# కులగణన చేయాలి

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .**



**టీ మీడియా, ఫిబ్రవరి 15 ,న్యూ ఢిల్లీ:** ప్రధాని హెూదాను అగౌరవపరచలేదు. పుట్టుకతోనే ప్రధాని బీసీ కాదు అని మాత్రమే అన్నా ను. మోదీకి నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే జన గణనలో కులగణన చేసి చూపించాలి' అని డిమాండ్ చేశారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ నేడు ఢిల్లీ, టెన్ జన్ పథ్ లోని సోనియా గాంధీ నివాసంలో రాహుల్ గాంధీతో భేటి అయ్యారు..ఈ ఇద్దరు నేతలు దాదాపు గంట సేపు వివిధ అంశాలపై చర్చించారు.. ముఖ్యంగా రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, పాలనాపరమైన అంశాలను రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి వివరించారు.సమావేశం అనంతరం రేవంత్ మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడుతూ, రాహుల్ గాంధీతో తనకు ఎలాంటి గ్యాప్ లేదని స్పష్టం చేశారు. కులగణన గురించి రాహుల్ గాంధీతో సంపూర్ణంగా వివరించానని సీఎం తెలిపారు. 'తెలంగాణలో కులగణన శాస్త్రీయంగా జరిగింది. రాష్ట్రంలో జరిగిన కులగణన దేశానికే రోడ్ మ్యాప్. దేశంలో ఎవరూ చేయలేని విధంగా మేం కులగణన చేశాం. కులగణనలో ఎలాంటి తప్పులు చోటుచేసుకోలేదు. ఒక్కో ఎన్యుమనేటర్ కు 150 ఇళ్లు కేటాయించాం. తప్పులు ఎక్కడా జరగలేదు. రాష్ట్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఆ సభకు అగ్రనేత రాహుల్ గాంధీ రావాలని కోరాను. రాహుల్ గాంధీ చెప్పిన సూచనలు పాటిస్తున్నాను' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.తెలంగాణ లో జరిగన కులగణనపై ప్రతిపక్షాలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని రేవంత్ చెప్పారు. 'రాజకీయ కోణంలోనే కాదు ప్రజా సంక్షేమం కోణంలోనే కులగణన జరిగింది. ప్రతిపక్షాలు కావాలనే అబద్ధాలను ప్రచారం చేస్తున్నాయి. మా పాలనతో ఎక్కడా లెక్క తప్పు లేదు. కులగణన కు సంబంధించి అసెంబ్లీలో తీర్మానం చేస్తాం. ఆ వెంటనే పార్లమెంట్ కు పంపిస్తాం. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు ఎలా తీర్పును ఇస్తుందో చూడాలి. సుప్రీంకోర్టు తీర్పు కన్నా ముందే బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏదో మాట్లాడుతున్నారు. సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ లు ఏ పార్టీలు గెలిచి ఏ పార్టీలో మంత్రులుగా చేరారో చెప్పాలి' అని సీఎం ప్రశ్నించారు.తనపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ విపక్ష నేతలు పైశాచిక ఆనందాలు పొందుతున్నారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. 'నేను కొందరికి నచ్చవచ్చు. నచ్చకపోవచ్చు. నన్ను కొందరు అంగీకరించక పోవచ్చు.. కానీ నా పని నేను సక్రమంగా చేస్తున్నాను. నన్ను ఎవరూ ప్రశ్నించే పరిస్థితిని తెచ్చుకోను. కాంగ్రెస్ తరఫున తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హామీలు ఇచ్చింది నేను. హామీలు అమలు చేయకపోతే అడిగేది కూడా నన్నే. కేబినేట్ విస్తరణ నా ఒక్కడి నిర్ణయం కాదు. నా పై ఎవరు ఏమనుకున్నా..? ఎలాంటి విమర్శలు చేసినా.. నేను పట్టించుకోను. పీసీసీ కార్యవర్గం, మంత్రి వర్గ విస్తరణ తదితర అంశాలపై కొందరు పైశాచిక ఆనందం కోసం అబద్దాలు ప్రచారం చేస్తున్నారు' అని మండి పడ్డారు.

## కుంభమేళా
## గడువు పొడిగించండి

**-అఖిలేష్ యాదవ్**



**టీ మీడియా, ఫిబ్రవరి 15 ,లక్నో :** మహాకుంభమేళాకు జనం పోటెత్తుతున్నారు. రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. ట్రాఫిక్ పరిస్థితి చెప్పన వసరం లేదు. యాత్రికులు శనివారం పడవల్లో కూడా ప్రయాగ్ రాజ్‌కు చేరుకున్నారు. కిటకిటలాడుతున్న జన సందోహం మధ్య వయసు పైబడిన వారు మహాకుంభమేళాలో పాల్గొనలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో మహాకుంభమేళా గడువును పొడిగించాలని సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యుపి ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. '65-70 వయసు పైబడిన వారు ఈ మహాకుంభమేళాలలో పాల్గొనలేకపోతున్నారు. గతంలో కుంభమేళా 75 రోజులపాటు కొనసాగింది. ఇప్పుడు జరుగుతున్న కుంభమేళా గడువు తక్కువ. సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న యాత్రికులను దృష్టిలో పెట్టుకుని కుంభమేళా గడువును పొడిగించాలి' అని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా కుంభమేళా తొక్కిసలాటలో మృతి చెందిన వారి సంఖ్యే కాదు.. పాల్గొన్న వారి సంఖ్య కూడా దాస్తుంది. ఇప్పటివరకు 50 కోట్ల మందే కుంభమేళాలో పాల్గొన్నారు అని ప్రభుత్వం చెబుతోంది. కానీ 60 కోట్ల మంది వరకు ఈ కుంభమేళాలో పాల్గొన్నారు అని అఖిలేష్ యాదవ్ అన్నారు.



## బంగారం, నగదు స్వాధీనం

- సినిమా పక్కీలో చోరీలు..
- రాచకొండ డీసీపీ రాజేష్ చంద్ర.

మిగతా 3లో..

# ఢిల్లీలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్

- మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై ఫోకస్
- వేగంగా కదులుతున్న పావులు.



**టీ మీడియా, ఫిబ్రవరి 15 ఢిల్లీ:**దేశ రాజధాని ఢిల్లీలో పాగా వేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తోంది భారతీయ జనతా పార్టీ. ఈ క్రమంలోనే ఢిల్లీలో డబుల్ ఇంజన్ కాదు.. 'ట్రిపుల్ ఇంజన్' సర్కార్ అంటోంది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ అధికార పీఠం దక్కించుకున్న బీజేపీ.. ఇప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే గ్రౌండ్ లెవల్‌లో కసరత్తు మొదలు పెట్టింది. మున్సిపల్ స్థాయిలోనూ బీజేపీ విజయం సాధించి.. మేయర్ పీఠం దక్కించుకుంటే 'ట్రిపుల్ ఇంజన్' సర్కార్ బీజేపీ ఏలుబడిలోకి వచ్చినట్టవుతుంది.అందుకే ఎంసీడీ ఎన్నికల్లోనూ పట్టు సాధించాలని ఆశిస్తోంది భారతీయ జనతా పార్టీ. ఇందుకోసం అమ్ ఆద్మీ పార్టీ కౌన్సిలర్లకు గాలం వేస్తోంది కమల దళం. తాజాగా నలుగురు ఆప్ కౌన్సిలర్లు బీజేపీలో చేరారు. ఇప్పటి వరకు మొత్తం 12 మంది ఆప్ కౌన్సిలర్లు బీజేపీలోకి జంప్ అయ్యారు. చాలా మంది ఆప్ కౌన్సిలర్లు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కంటే ముందే బీజేపీలో చేరారు. దీంతో బీజేపీ బలం మరింత పెరిగింది.ఇక ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 250 కౌన్సిలర్ స్థానాలున్నాయి. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 8 మంది బీజేపీ కౌన్సిలర్లు, ముగ్గురు ఆప్ కౌన్సిలర్లు ఎమ్మెల్యేలుగా నెగ్గారు. అలా ఎంసీడీలో 12 కౌన్సిలర్ స్థానాలు ఖాళీ అయ్యాయి. వాటికి ఉప ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టారు కమలనాథులు. మునిసిపల్ కార్పొరేషన్ అఫ్ ఢిల్లీలో తాజాగా బీజేపీ బలం 112, ఆప్ బలం 119గా ఉంది. అయితే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఎంసీడీలో బీజేపీ బలం పెరిగింది. ఢిల్లీలోని ఏడుగురు లోక్‌సభ ఎంపీలు, ముగ్గురు రాజ్యసభ ఎంపీలు, ఎంసీడీ పరిధిలోని 14 మంది ఎమ్మెల్యేలకు కూడా మేయర్ ఎన్నికల్లో ఓటు హక్కుంది. మేయర్ ఎన్నికల్లో ఓటు హక్కున్న 14 మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎంపీలు బీజేపీకి చెందినవారే. అంటే ఏప్రిల్ జరిగే ఎన్నికల్లో మేయర్ సీటు గెలుచుకునే అవకాశాలు బీజేపీకి బలంగా ఉన్నాయి. ఢిల్లీ ప్రజలు ట్రిపుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకుంటున్నారని , అందుకే ఆప్ కౌన్సిలర్లు కూడా బీజేపీలో చేరుతున్నారని అన్నారు ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా.మరోవైపు ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ రెడీ అవుతోంది. ఇందుకు సంబంధించిన సన్నాహాలను మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ముహూర్తం కూడా ఫిక్స్ చేసింది. ఫిబ్రవరి 19 లేదా 20వ తేదీన ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. అయితే కౌన్ బనేగా ఢిల్లీ సీఎం? హస్తినాకి కొత్త బాస్ ఎవరనే దానిపై ఇంకా ఉత్కంఠ నెలకొంది. ఫిబ్రవరి 17, 18 తేదీల్లో శాసనసభా పక్ష సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నుకోనున్నారు. మరోవైపు గెలిచిన 48 మంది ఎమ్మెల్యేలలో 15 మంది పేర్లను షార్ట్ లిస్ట్ చేశారు. వారిలో తొమ్మిది మందిని ముఖ్యమంత్రి, మంత్రులు, స్పీకర్ పదవులకు ఎంపిక చేయనున్నట్లు సమాచారం.ఇదిలాఉండగా, సీఎం రేసులో న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి మాజీ సీఎం కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ సహా పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. మరి ఎవరిని ఫైనల్ చేస్తారన్నది మోదీతో భేటీ తర్వాత ఓ క్లారిటీ వస్తుందని ఢిల్లీ బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రస్తుతం ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆయన రాగానే ఢిల్లీ పీఠంపై కూర్చునేదీ ఎవరో తేలిపోనుంది.

## గ్రీన్ తెలంగాణకు చేయూతనిస్తాం

- దశల వారీగా ఈవీ బస్సులు రోడ్లపైకి
- సమ్మిట్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి ఉద్ఘాటన



**టీ మీడియా, ఫిబ్రవరి 15 ,హైదరాబాద్:** భవిష్యత్‌లో హైదరాబాద్‌లోని చాలా వెహికల్స్‌ను బ్యాటరీ వెహికల్స్‌గా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఎలక్ట్రానిక్ వాహనాలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో శనివారం జరిగిన గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌కు హాజరైన భట్టి.. భవిష్యత్తులో సిటీలో ఉన్న బస్సులను దశలవారీగా బ్యాటరీ బస్సులుగా మారుస్తామని చెప్పారు. ఢిల్లీ లాగా హైదరాబాద్‌ను కానివ్వబోమన్నారు. భవిష్యత్‌లో అన్నీ ఎలక్ట్రిక్ బస్సులే నడిపిస్తామన్నారు.

### నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ..

ఫ్యూచర్ సిటీ ముఖ్యమంత్రి డ్రీమ్.. దాన్ని నెట్ జీరో సిటీగా చేయబోతున్నాం. హైదరాబాద్‌ను నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. మూసీ పునరుజ్జీవన కార్యక్రమంలో ఒక మైలు రాయి లాంటిదన్నారు. మూసీలో మంచినీళ్లు పారేలా చర్యలు తీసుకుంటామన్నారు. మూసీ ప్రక్షాళన కోసం ఎంతైనా ఖర్చు చేస్తామన్నారు. దశాబ్ద కాలంగా స్టేట్ లో ఎనర్జీ పాలసీ లేదన్నారు. దావోస్ లో రాష్ట్రానికి లక్షా 50వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం 10 వేల కోట్లు కేటాయించాం..ఫ్లై ఓవర్లు, సబ్ వే లు నిర్మిస్తామన్నారు.

**రియల్ రంగానికి సపోర్టు చేస్తాం..**

రియల్ ఎస్టేట్ రంగం, కన్స్ట్రక్షన్ సంస్థలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. బిల్డర్స్ ని ఇబ్బంది పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ చూడదన్నారు. గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్ట్ లకి రాష్ట్ర ప్రభుత్వ సపోర్ట్ ఉంటుందన్నారు. తెలంగాణ యంగ్ స్టేట్ అయినా చాలా ఫాస్ట్ గా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తాము చేసేపని ప్రతిదీ రాష్ట్రాభివృద్ధి కోసమేనని చెప్పారు.



## సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 15, నర్వ:** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని నర్వ మండలంలో బుడ్డగాని తాండలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారికంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరుపున తప్పకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మరోసారి అందరికీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కెసిఆర్ జన్మదినం సందర్భంగా వృక్షార్జన

**టీ మీడియా, ఫిబ్రవరి 15 ,దేవరకద్ర :** కేసీఆర్ జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగ మొక్కలు నాటిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ,ఎమ్మెల్సీ నవీన్. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు వినూత్న జన్మదిన శుభాకాంక్షల వృక్షార్చన మరో హరిత బృహత్ కార్యానికి శ్రీకారం చుట్టారు. పచ్చటి మొక్కే మా జన నేతకు ఘన కానుక అని,ఆకాంక్షలు నెరవేర్చి ఆత్మగౌరవ బావుటా ఎగరేసి,స్వరాష్ట్రాన్ని సాధించి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన తెలంగాణ బాపు కెసిఆర్. పసికూన రాష్ట్రాన్ని దేశానికే తలమానికంగా నిలిపిన రాజకీయ చాణక్యుడు తానే తెలంగాణమైతానే తెలంగాణ గళమై దళమై వివక్ష నిప్పులగుండం నుంచి తల్లి తెలంగాణను విముక్తం చేసి తెనగాణ రాజకీయ చైతన్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ కల్పతరువుకు వృక్షార్చనే చిరుకానుక అని ఎమ్మెల్సీ నవీన్ అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**టీ మీడియా, ఫిబ్రవరి 15,వేడ్చల్:** కుత్భుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని అందజేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పునారెడ్డి ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని తెలియజేయడం జరిగినది. లబ్ధిదారుడు తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ తనకి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేయడం జరిగినది.

## ఉచిత స్కూటీ హామీ అమలుపైన పోస్ట్ కార్డు ఉద్యమం



**టీ మీడియా, ఫిబ్రవరి 15, వనపర్తి బ్యూరో :** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా 23 మే 2023 సరూర్ నగర్ స్టేడియంలో యూత్ డిక్లరేషన్ పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించి 18 ఏళ్లు నిండిన ప్రతి అమ్మాయికి ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామని ప్రకటించిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ మాయ మాటలతో రాష్ట్రంలో ఉన్న విద్యార్థినిల కుటుంబాలు కోటి ఆశలతో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు గద్దెనెక్కి 14 నెలలు గడుస్తున్న ఉచిత స్కూటీ లా ఊసెత్తడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీల హామీను సాధించేంత వరకు పోస్ట్ కార్డుల ద్వారా నిరసన తెలియజేసి పెద్దఎత్తున ఉద్యమించి విద్యార్థినిలకు హక్కుగా రావలసిన ఉచిత స్కూటీలను కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచి సాధించుకుందాం.ఇట్టి కార్యక్రమంలో సోషల్ మీడియా సమన్వయకర్త సునీల్ వాల్మీకి , జిల్లా యువ నాయకులు గాలిగల క్రాంతికుమార్, వనపర్తి జిల్లా యువ నాయకులు అబ్దుల్ అలీమ్, బిఆర్ఎస్వి నాయకులు నవాజ్, నీలం భాను, రఘు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వంశీ ఇంట్లో సోదాలు

### - దొరకని ఫోన్, వెనుదిరిగిన పోలీసులు



**టీ మీడియా, ఫిబ్రవరి 15 ,హైదరాబాద్ బ్యూరో:** వైఎస్సార్సీపీ నేత వల్లభనేని వంశీ కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో నిందితుడు వల్లభనేని వంశీని ఇప్పటికే అరెస్ట్ చేశారు. తాజాగా హైదరాబాద్‌లోని వల్లభనేని వంశీ నివాసంలో ఏపీ పోలీసుల సోదాలు నిర్వహించారు. దాదాపు 2 గంటలపాటు రాయదుర్గంలోని వంశీ నివాసంలో సోదాలు చేశారు. ఇందుకోసం ఏపీ నుంచి హైదరాబాద్‌కు రెండు ప్రత్యేక బృందాలు వెళ్లాయి. చివరగా వంశీ ఇంట్లోనే సెల్‌ఫోన్ టవర్ లోకేషన్ చూపించింది.అయితే వల్లభనేని వంశీ ఇంట్లో విస్తృతంగా గాలించినా ఫోన్ లభించకపోవడంతో ఏపీ పోలీసులు వెనుదిరిగారు. వంశీ మొబైల్‌లో కీలక ఆధారాలు ఉన్నాయని పోలీసులు భావిస్తున్నారు. దీంతో వంశీ సెల్‌ఫోన్ కోసం విజయవాడ కోర్టులో ఇప్పటికే పోలీసుల పిటిషన్ వేశారు. కస్టడీకి కోరుతూ వేసిన పిటిషన్‌లోనూ వంశీ సెల్‌ఫోన్ అంశం ప్రస్తావించారు. అదే విధంగా ఇతర నిందితుల గాలింపులో వంశీ సెల్‌ఫోన్ కీలకం కానుంది. పరారీలో ఉన్న నిందితుల కోసం మరో బృందం గాలిస్తోంది.పరారీలో ఉన్న నిందితులను గాలించేందుకు పోలీసులు రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. రెండు బృందాలు హైదరాబాద్ వెళ్లినట్లు సమాచారం. ఈ కేసులో వంశీ ఫోన్ కీలకంగా మారుతుంది. ఫోన్ ద్వారా ఎవరెవరితో మాట్లాడారు. ఎక్కడెక్కడ వంశీ తిరిగాడు అనే విషయాలు తెలుస్తాయి. వంశీ అధికంగా వాట్సప్ ద్వారా ఫోన్లు మాట్లాడేవారని పోలీసులు భావిస్తున్నారు. వంశీని హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన సమయంలో ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకోలేకపోయారు. ఫోన్‌ను సీజ్ చేసేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులు కస్టడీ పిటిషన్‌లోనూ కోరారు. ఫోన్‌ను ఫోరెన్సిక్‌కు పంపిస్తే మరిన్ని ఆధారాలు లభిస్తాయని పోలీసులు పిటిషన్?లో తెలిపారు.హైదరాబాద్ రాయదుర్గం పరిధిలోని వంశీ ఇంటిని తనిఖీ చేస్తే ఫోన్ దొరికే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే 12 మంది ఉన్నట్లు పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. వంశీతో సహా మొత్తం ముగ్గురు నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేశారు. వంశీ ప్రధాన అనుచరుడు కోటేశ్వరరావు అలియాస్ కోట్లు ఈ కేసులో ఏ2 గా ఉన్నాడు. కోట్లు ద్వారానే వంశీ, సత్యవర్ధన్?ను కలిసినట్లు సమాచారం. కోట్లుని అదుపులోకి తీసుకుంటే ఈ కేసులో పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.

# నకిలీ నోట్లు తయారు నిందితులు అరెస్టు

### - ప్రింటింగ్ సామాగ్రి, జిరాక్స్, యంత్రాలను సీజ్

**టీమీడియా,ఫిబ్రవరి15,గుంటూరు:** వ్యాపారాల్లోనష్టాలువచ్చాయనిఅతడుచెడుమార్గాన్నిఎంచుకున్నాడు.నకిలీనోట్లుద్వారాడబ్బుసంపాదించాలనుకున్నాడు. ఇందుకోసం సామాజిక మాధ్యమాలను ఆశ్రయించాడు. చివరికి కటకటాలపాలయ్యాడు.సామాజిక మాధ్యమాల్లో చూసి : నకిలీ నోట్ల వ్యవహారంలో ప్రధాన నిందితుడైన కర్రి మణికుమార్ గుంటూరులో నివాసం ఉంటున్నాడు. మొదట్లో వస్త్ర వ్యాపారం చేసి నష్టపోయాడు. ఆ తర్వాత మరికొన్ని వ్యాపారులు చేసినా లాభాలు రాలేదు. ఎలాగైనా డబ్బు సంపాదించాలని అడ్డదారులు తొక్కాడు. చివరికి దొంగనోట్లు ముద్రించాలని నిర్ణయించుకున్నాడు. దొంగ నోట్ల ఎలా ముద్రించాలని సామాజిక మాధ్యమాల్లో చూసి నేర్చుకున్నాడు.



### ప్రింటింగ్ పరికరాలతో దొంగనోట్లు


వస్త్రాలపై ప్రింటింగ్ వేయడంలో నేర్పరి అయిన మణికుమార్ పాత గుంటూరుకు చెందిన దోనెపూడి మధుతో కలిసి రెండు నెలల క్రితం దొంగ నోట్లు ముద్రించేందుకు సామగ్రి కొనుగోలు చేశాడు. గుంటూరు కేంద్రంగా ప్రింటింగ్ పరికరాలను పెట్టి దొంగనోట్లు తయారు చేశాడు. వీటిని చలామణీ చేసేందుకు కె. గంగవరం మండలానికి చెందిన చిత్తూరు హరిబాబు, కాజులూరు మండలానికి చెందిన పరిపూర్ణ శ్రీనివాస్, చీకట్ల ఏడుకొండలుతో చేతులు కలిపాడు. చివరికి వీరి గుట్టును తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు, అనపర్తి పోలీసులు రట్టు చేశారు.

### మెకానిక్‌కు దొంగనోట్లు

హరిబాబు తన వాహనాన్ని బిక్కవోలులో రిపేర్ చేయించుకుని మెకానిక్‌కు దొంగనోట్లు ఇచ్చాడు. మెకానిక్ రాంబాబు ఫిర్యాదు మేరకు పోలీసులు విచారించి ఈ నెల 7వ తేదీన చిత్తూరు హరిబాబు, పరిపూర్ణ శ్రీనివాస్, చీకట్ల ఏడుకొండలును అరెస్టు చేశారు. వాళ్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రధాన నిందితుడు కర్రి మణికుమార్, దోనెపూడి మధును పట్టుకున్నారు. ఐదుగురిని వద్ద నుంచి కోటి ఆరు లక్షల రూపాయల విలువైన దొంగనోట్లను స్వాధీనం చేసుకున్నారు.ప్రింటింగ్ సామగ్రి, జిరాక్స్ యంత్రాలను సీజ్ చేశారు. సంతలు, చిన్న చిన్న వ్యాపారాల్లో నకిలీ నోట్లు చలామణీ చేసేందుకు నిందితులు నోట్లు తయారు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. వీరి వెనక పెద్ద ముఠా ఉందా అనే అనుమానాలు ఉన్నాయని, అందుకోసమే పీటీ వారెంట్‌పై అదుపులోకి తీసుకుని విచారిస్తామని జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ తెలిపారు.

# మరోసారి సమగ్ర కులగణన సర్వే

### - టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే అధికారులే వస్తారు



**టీ మీడియా, ఫిబ్రవరి 15 ,హైదరాబాద్ బ్యూరో:** సమగ్ర కులగణనలో పాల్గొనని వారి వివరాలను అధికారులు రేపటి నుంచి నమోదు చేయనున్నారు. స్వచ్ఛందంగా ముందుకొచ్చిన వారి వివరాలను నమోదు చేసుకోనున్నారు. కులగణన కోసం 040-21111111 టోల్ ఫ్రీ నంబరు అందుబాటులో ఉంటుందని ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే ఎన్యూమరేటర్లు ఇంటికి వచ్చి మరీ సంబంధిత వివరాలను నమోదు చేస్తారని వెల్లడించారు.

### అందుబాటులోనే ఎన్యూమరేటర్లు

గ్రామీణ ప్రాంతాలకు ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణాలు, నగరాల్లో వార్డు, డివిజన్ కార్యాలయాల్లోని ప్రజాపాలన సేవా కేంద్రాలకు వెళ్లి సమగ్ర కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చని సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. కార్యాలయాల్లో శిక్షణ పొందిన ఎన్యూమరేటర్లు అందుబాటులో ఉంటారన్నారు. కులగణన సర్వే వెబ్‌సైట్ https://seeepcsurvey.cgg.gov.in నుంచి అప్లికేషన్? ఫారం డౌన్‌లోడ్ చేసుకుని దానిని నింపి ప్రజాపాలన సేవా కేంద్రాల్లో అందజేయవచ్చని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల 56 వేల 323 కుటుంబాల వివరాలు గతంలో జరిగిన కులగణనలో నమోదు కాలేదని ఈ సందర్భంగా సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు.

# వరద మాటే వినపడొద్దు

- ఏఐని రంగంలోకి దింపిన బల్దియా
- ప్రారంభమైన జీఐఎస్ సర్వే




**టీ మీడియా, ఫిబ్రవరి 15 ,హైదరాబాద్ బ్యూరో:** గ్రేటర్‌కు వానాకాలం వచ్చిందంటే చాలు వణుకు పుడుతుంది. చిన్న చినుకు పడినా రోడ్లు, కాలనీలు, వీధులు జలమయం అయిపోతాయి. మూసీ నది పరివాహన ప్రాంతాలైతే మరి చెప్పాల్సిన అవసరం లేదు. ఇళ్లు మునిగిపోతాయి. అక్కడే కాకుండా గ్రేటర్‌లో చాలా కాలనీల్లో ఇళ్లు వరద నీటికి మునిగిపోతాయి. రోడ్లపై వరద నీరు ప్రవహించి వాహనదారులను, ప్రయాణికులను, పాదచారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. ఎక్కడ మ్యాన్ హోల్ ఉంటుందో తెలియని పరిస్థితి వరద నీరు ఉన్న ప్రాంతాల్లో కనిపిస్తోంది. ఈ సమస్య వానాకాలంలోనే కాకుండా ఎప్పుడు వర్షం పడితే అప్పుడు ఈ సమస్య పెద్ద సవాల్‌గా మారుతోంది.దీనికి బల్దియా ఎన్ని చర్యలు తీసుకున్నా ఆఖరికి వాన పడినప్పుడు మళ్లీ పాత దృశ్యాలే కనిపిస్తున్నాయి. గ్రేటర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ ఉన్న ఎలాంటి ఉపయోగం లేదు. ఆ నాలాలు వర్షం పడినప్పుడు ఏరులై పొంగిపోర్లుతుంటాయి. వరద నీటితో ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోయి దోమలు, ఈగలు వంటివి వ్యాపించి, గ్రేటర్ పరిధిలోని ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఈ సమస్య ప్రతి ఏడాది రావడంతో ఆలోచనలో పడిన జీహెచ్ఎంసీ.. పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు మార్గాలను అన్వేషించింది.ఈ క్రమంలో ఇక నుంచి వరద నీటి సమస్య నుంచి గట్టెక్కేందుకు బల్దియా ఓ కీలక నిర్ణయాన్ని తీసుకుంది. కృత్రిమ మేథ(ఆర్టిఫియల్ ఇంటెలిజెన్స్) సాయంతో సర్వే చేయాలని నిర్ణయించింది. ప్రధాన రహదారులు, కాలనీలు వారీగా ఉన్న భూగర్భ వరదనీటి వ్యవస్థ, చెరువులను జియోట్యాగ్, పైకప్పులు లేని నాలాలు వంటి వాటిని 100 శాతం కచ్చితత్వంతో గుర్తించేందుకు ఐటీ విభాగం రంగం సంసిద్ధం అయింది. అందుకోసం డీజీపీఎస్(డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ విధానం) సాంకేతికతను ఉపయోగిస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రయోగాత్మకంగా ఐదు డివిజన్లలో నేటి నుంచి సర్వే నిర్వహిస్తున్నారు. ఇందుకు ఆర్క్‌జీఐఎస్ పేరుతో ఇప్పటికే యాప్‌ను రూపొందించారు.

**ముంపు ప్రాంతాలను ముందే ఊహించవచ్చు**

వర్షాకాలంలో ముంపు సమస్య నివారణకు వరదనీటి వ్యవస్థ మ్యాపింగ్‌పై బల్దియా ఇప్పటికే దృష్టి సారించింది. ఈ క్రమంలో నగరంలో జీహెచ్ఎంసీ ఇప్పటికే సర్వే చేస్తోంది. సమగ్ర వివరాలు సేకరిస్తే విపత్తు నివారణ చర్యలు సులభతరం అవ్వడమే కాకుండా నాలాల మ్యాపింగ్‌ను ప్రాంతాలు, రహదారుల వారీగా ఏఐ సాయంతో విశ్లేషించవచ్చును. నాలాల సామర్థ్యం, వర్షపాతం ఆధారంగా దగ్గరలోని ముంపు ప్రాంతాలను ముందే ఊహించవచ్చని ఓ సీనియర్ అధికారి తెలిపారు.

**జియో ఫెన్సింగ్**

వరద సమస్యకు పరిష్కారమే కాకుండా కాలనీ పార్కులు, వాటి హద్దులను జియో ఫెన్సింగ్ చేయాలని బల్దియా నిర్ణయం తీసుకుంది. ఎన్నెన్ని ప్రజా మరుగుదొడ్లు ఉన్నాయని, అవి పనిచేస్తున్నాయా లేకుంటే పని చేయడం లేదా అనే కారణాలను యాప్‌లో నమోదు చేయనున్నారు. కాలనీల్లో ఖాళీ స్థలాలు, వాటి స్థితిగతులను లెక్కగట్టనున్నారు. డ్రోన్లతో చిత్రీకరించిన డిజిటల్ పటంపై వివరాలను పొందుపరిచి జాగ్రత్త పరచనున్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతివేడుకలు

### పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్



**టీ మీడియా, ఫిబ్రవరి 15, వనపర్తి బ్యూరో :** బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ 12 కోట్ల మంది మా లంబాడ జాతి ఆరాధించే సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి పురస్కరించుకొని దేశవ్యాప్తంగా సేవాలాల్ మహారాజు జయంతిని జరుపుకుంటున్నామని సంస్కృతి సంప్రదాయాలు ఆరాధ్యదైవాలు అంతా ఒకటిగా ఉన్నటువంటి ఈ జాతి సంస్కృతిని గౌరవాన్ని కాపాడటం కోసం మహారాష్ట్రలో పెద్ద స్ఫూర్తి కేంద్రాన్ని వేలకోట్ల రూపాయల ఖర్చుపెట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏర్పాటు చేశారని రాబోయే తరాలకు వీరి చరిత్ర భావితరాలకు అందించడం కోసం స్ఫూర్తి కేంద్రం కీలకం కాబోతోందని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూఎస్టీ మోర్చా రాష్ట్రనాయకత్వం ఆధ్వర్యంలో బిజెపిపార్లమెంటు సభ్యుల బృందం ఢిల్లీలో కేంద్ర సాంస్కృతిక శాఖా మంత్రి గజేంద్ర షెఖావత్ ని కలిసి సేవాలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని విజ్ఞప్తి చేయడం జరిగిందనిఈ జాతి గొప్పతనం గురించి, జాతి సమస్యల గురించి మోడీకి పూర్తి అవగాహన ఉంది కాబట్టి సేవాలాల్ మహారాజ్ జయంతి వచ్చే ఏడాది ఉత్సవాలని దేశవ్యాప్తంగా అధికారికంగా జరుపుతారని ఆశిస్తున్నామనిజాతి ఔన్నత్యం కోసం భారతీయ జనతా పార్టీ బంజారాలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి%ఁ%జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాటముని కృష్ణ గౌడ్, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్ చారి, రాయన్న సాగర్, ఐటీ సెల్ జిల్లా కన్వీనర్ విజయ్ సాగర్, పట్టణ ఉపాధ్యక్షుడు ఉందేకోటి అంజి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసులు , ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు చాణిక్య, విజయ్ యువమోర్చా వనపర్తి మండల అధ్యక్షులు , వెంకటేష్ నాయక్ గిరిజన మోర్చా వనపర్తి పట్టణ అధ్యక్షులు , శంకర్ నాయక్ , లింగేశ్వర్ గోవింద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు

### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 15, వనపర్తి బ్యూరో :** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని, ఇల్లు నిర్మించుకుంటామనే భరోసా ఉన్న వారంతా ఇళ్ల నిర్మాణం చేపట్టుకోవచ్చుననీ. సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా ప్రతి ఒక్కరికి అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని రాజీనామా చేయాలంటూ ఇటీవల కేటీఆర్ మాట్లాడిన మాటలకు ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు.దమ్ముంటే తండ్రి, కొడుకులు , బావ ముగ్గురు రాజీనామాలు చేసి మళ్లీ గెలవాలని మీకు డిపాజిట్లు కూడా గల్లంతవ్వడం ఖాయమని ఆయన సవాల్ విసిరారు.పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించిన మీరు నేడు గ్రామ గ్రామాన హరికథలు చెప్తే నమ్మేవారు ఎవరూ లేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అధికారం కోల్పోయిన నాయకులు గ్రామాల మీద పడి అబద్ధాలు ప్రచారం చేస్తూ తిరుగుతున్నారని అటువంటి వారిని ఎవరు నమ్మరాదని ఎమ్మెల్యే సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుంచి జెడ్పిటిసి వరకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన వనపర్తి మండలం, వనపర్తి పట్టణానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్


**టీ మీడియా, ఫిబ్రవరి 15, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను శనివారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాగవరం గ్రామ శివారులోని సేవా లాల్ భవన్ లో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల ఉన్న తాండాల నుండి గిరిజనులు హాజరు కాగా లంబాడి మహిళలు తమ సాంప్రదాయ దుస్తులతో వేడుకలకు హాజరయ్యారు. ముందుగా సేవాలాల్ మహారాజ్, మేరమ యాడి దేవతకు మహాభోగ్ (హెూమం) కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి లంబాడి పూజారులు రాజ్ పవార్, బిక్క్యా నాయక్ తో కలిసి సాంప్రదాయ బద్ధంగా హెూమంలో నెయ్యి, కడావ్ ప్రసాదం వేసి నైవేద్యం సమర్పించారు.. వనపర్తి నియోజకవర్గానికి రూ. 2.68 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.తన నియోజకవర్గంలో సేవా లాల్ దేవాలయాన్ని నిర్మించేందుకు అదేవిధంగా ఇప్పుడు ఉన్న సేవా లాల్ భవన్ అన్ని వసతులతో పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ దేవతను మెప్పించి చనిపోయిన తన ఎద్దులను, గుర్రాన్ని బ్రతికించుకొని తాను మెరామ యాడికి సేవకుడు అయిన సేవాలాల్ చాలా గొప్ప పుణ్యాత్ముడని కొనియాడారు. దౌర్జన్యానికి వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో పోరాటం చేసిన యోధుడని అన్నారు. దొంగతనాలు చేయొద్దు, మాంసాహారం తినొద్దు అని బోధించారని గుర్తు చేశారు. వనపర్తి జిల్లాకు ఎస్టీ గురుకుల పాఠశాల తీసుకురావడంలో కృషి చేశానని గుర్తు చేశారు.గిరిజనుల్లో శంకర్ నాయక్, జాత్రు నాయక్, వాల్యా నాయక్ సైతం మాట్లాడారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పి. సీతారాం నాయక్, గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బా రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎంపిపి కిచ్చా రెడ్డి, గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు చంద్రు నాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అర్జున్ నాయక్, మాజీ జడ్పీటిసి హనుమంతు నాయక్, వి. రాధా కృష్ణ, సూర్య నాయక్, కృష్ణా నాయక్, గిరిజన ఉద్యోగులు, గిరిజన మహిళలు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్దే ధ్యేయంగా పనిచేసిన శ్రీ ధర్ కు సన్మానం

**టీ మీడియా, ఫిబ్రవరి 15, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని 30వ వార్డుకు చెందిన కాలనీవాసులు ఇటీవల పదవి కాలం ముగిసిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ను జంగిడి పురం రోడ్ 11 వ నంబర్ కాలనీ వాసులు శనివారం ఘనంగా సన్మానించారు. కాలనీ వేగంగా విస్తరిస్తున్న దానికి అనుగుణంగా వాకిటి శ్రీధర్ 30 వ వార్డు ను వార్డ్ ను అభివృద్ధి చేశారని వారి నాయకత్వాన్ని బలపరుస్తామని అన్నారు.ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ

గత 25 సంవత్సరాల నుండి ప్రజా సేవలో ఉన్నానని 30వార్డ్ కొత్త కాలనీ అయినపట్టికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సహకారముతో కోట్ల రూపాయలతో సి.సి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్తు లైన్లు, మంచినీటి పైప్ లైన్స్, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇంకా అభివృద్ధి చేయాల్సింది చాలా ఉందని అన్నారు. ఎప్పుడు ప్రజలకు అందు బాటులో ఉంటానని సహకరించిన అధికారులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ , మాజీ సర్పంచ్ రాములు, సుదర్శన్ గౌడ్, రంజిత్, శివకుమార్, వెంకటస్వామి గౌడ్, స్వాగత్ రెడ్డి, రాకేష్ నాయుడు, చిన్న స్వామి, శివుడు తదితరులు పోల్గొన్నారు.



## విగ్రహా ప్రతిష్టకు హాజరైన

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 15, వనపర్తి బ్యూరో :** వనపర్తి మండలం మెంటేపల్లి గ్రామం రాఘవేంద్ర నగర్ కాలనీలో బంగారు మైసమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు చిన్నారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మారెడ్డి, మెంటే పల్లి రాములు, వెంకటేశ్వర్ రెడ్డి మన్యపు రెడ్డి , అశోక్ రెడ్డి, రాఘవరెడ్డి , రవీందర్ రెడ్డి, భరత్ రెడ్డి, యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ కృష్ణ దేవాలయం లో శ్రీ కృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్టాపన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు చిన్నారెడ్డిని శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, బీచుపల్లి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, గట్టు రాజు , రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పెబ్బేరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి ఎలక్ట్రికల్ షాప్ శనివారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదం సంబవించి పూర్తిగా కాలిపోయిన విషయాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి షాప్ వద్దకు వెళ్లి వారి కుమారుడు గౌని యుగేందర్ రెడ్డిని జరిగిన విషయం గురించి ఆరా తీయడం జరిగింది . పెబ్బేర్ రెవెన్యూ ఆఫీసర్లతో జరిగిన ఆస్తి నష్టాన్ని గుర్తించి వివరాలు తెలపాలని సూచించారు .ఇట్టి కార్యక్రమంలో కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, గౌని బుచ్చారెడ్డి , గౌని కోదండరామిరెడ్డి , కృపాకర్ రెడ్డి, జనంపల్లి మహేశ్వర్ రెడ్డి ,మన్యం, ఎండి ముస్తాక్ , మహేశ్వర్ రెడ్డి, జనంపల్లి సాయి రెడ్డి ,బొట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



### అమరావతిలో

## రూ.2,903 కోట్లతో పనులు

**- టెండర్లు ఆహ్వానించిన ఏడీసీఎల్**

**- తొమ్మిది రహదారుల పనుల కోసం బిడ్లకు ఆహ్వానం**

**టి మీడియా, ఫిబ్రవరి 15,అమరావతి :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని అమరావతి పనులు వేగం పుంజుకున్నాయి. పెండింగ్ పనులు పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలోనే రాజధానిలో చేపట్టనున్న పనులకు సంబంధించి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) టెండర్లు పిలిచింది. మిగిలిన తొమ్మిది రహదారుల పనుల కోసం రూ.2,903.76 కోట్లతో బిడ్లను ఆహ్వానించింది. ఇందులో ఈ2, ఈ5, ఈ7, ఈ11, ఈ13, ఈ15, ఈ4, ఎన్8, ఎన్13 రోడ్ల నిర్మాణాలు ఉన్నాయి.వీటితో పాటు వాన నీటి మళ్లింపు పనులు, మురుగునీటి డ్రెయిన్లు, భూగర్భంలో విద్యుత్, ఇంటర్నెట్ తీగల కోసం డక్ట్‌లు, పాదచారులు నడిచేందుకు బాటలు, అవెన్యూ ప్లాంటేషన్, సైక్లింగ్ చేసే వారి కోసం ప్రత్యేక ట్రాక్‌లు, తదితర వసతులను ఏర్పాటు చేయనున్నారు. టెండర్ల దాఖలుకు వచ్చే నెల 3న సాయంత్రం నాలుగు గంటల వరకు గడువు విధించారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు సాంకేతిక బిడ్లను తెరవనున్నారు.

ఎక్కువ మందికి అవకాశం

పనులకు సాధ్యమైనంత ఎక్కువ మంది గుత్తేదారులు పాల్గొనేందుకు మార్గం సుగమమైంది. సర్కార్ టెండర్ల నిబంధనల్లో మార్పులు చేసింది. సీఆర్డీఏ, ఏడీసీఎల్ కొత్తగా పిలిచే టెండర్లకు ఇవి వర్తిస్తాయి. ఇప్పటి వరకు కేవలం కొద్దిమంది మాత్రమే బిడ్లు దాఖలు చేస్తున్నారు. ఇకపై ఎక్కువ మంది టెండర్లలో పాల్గొనే వీలుంది. దీని వల్ల పోటీతత్వం పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.బిడ్ల సామర్థ్యాన్ని పెంచింది. దీంతో చిన్న కంపెనీలు కూడా టెండర్లలో పాలుపంచుకునే వెసులుబాటు కలగనుంది. వరల్డ్ బ్యాంకు, ఏడీబీ రుణంతో రూ.14,874 కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ, ఏడీసీలు టెండర్లు పిలిచాయి. ఎన్నికల కమిషన్ కూడా పచ్చజెండా ఊపడంతో గడువు ముగిసిన టెండర్లను తెరిచారు. తెరిచిన బిడ్లకు వచ్చే నెలలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక ఖరారు చేసి, గుత్తేదారులతో ఒప్పందం చేసుకోనున్నారు. వచ్చే నెలలో రాజధాని పునర్నిర్మాణ పనులు మొదలు కానున్నాయి.

### రూ.50 వేలకు మించి నగదు

## తీసుకువెళ్తున్నారా? -

**-7 ఉమ్మడి జిల్లాల్లో ఎలక్షన్? కోడ్**

**- ఆధారాలు చూపకుంటే సీజ్?**




**టీ మీడియా, ఫిబ్రవరి 15,హైదరాబాద్ బ్యూరో :** ఉమ్మడి కరీంనగర్–మెదక్?–ఆదిలాబాద్?–నిజామాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆయా జిల్లాల్లో ఎలక్షన్? కోడ్ అమలులో ఉంది. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రజలు నగదుతో ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో సరైన పత్రాలు వెంట తీసుకువెళ్లకుంటే ఇబ్బంది పడే అవకాశం ఉంది.ఎమ్మెల్సీ ఎన్నికలు కావడంతో పెద్దగా హడావుడి లేక కోడ్ అమలులో ఉన్న విషయం చాలా మందికి తెలియడం లేదు. సాధారణ పరిస్థితుల మాదిరిగా నగదుతో ప్రయాణం చేస్తే అధికారులు పట్టుకుని సీజ్ చేసే అవకాశాలు ఉన్నాయి. పక్కా ఆధారాలతోనే నగదును తీసుకువెళ్లాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు.

### ఎన్నికల కోడ్ అమలులో పలు జాగ్రత్తలు

ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ఎన్నికల్లో ఎవరూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా అధికారులు పకట్బందీగా నిఘాను ఏర్పాటు చేశారు. జిల్లా, రాష్ట్ర సరిహద్దులలో, చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు మొదలయ్యాయి.నగదుతో ప్రయాణం చేయాల్సి వస్తే ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలి. రూ.50 వేలకు మించితే అందుకు సంబంధించిన పక్కా ఆధారాలతోనే ప్రయాణించాలి. లేదంటే ఆ నగదును సీజ్ చేసే అధికారం ప్రభుత్వ అధికారులకు ఉంటుంది. నగదు మాత్రమే కాదు వెండి, బంగారం లాంటి ఆభరణాలు కొనుగోలు చేసినా, ఇతర వస్తువులు కొనుగోలు చేసి పట్టణాల నుంచి గ్రామాలకు తీసుకువస్తున్నా సంబంధిత రసీదులు ఉండాలి. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కాబట్టి ఎక్కువగా వివాహ సామగ్రి, చీరలు, బంగారం, వెండి లాంటివి కొనేందుకు పెద్ద మొత్తంలో నగదును వెంట తీసుకుని నగరాలకు వెళ్తుంటారు. అలాంటి వారు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. పెద్దగా నిఘా లేదు కదా అనుకుని ఏమరపాటుగా ఉంటే మాత్రం ఇబ్బందులు పడాల్సి వస్తుంది.ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలకు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రకు జంట నగరాల నుంచి నిత్యం పెద్ద ఎత్తున రాకపోకలు జరుగుతుంటాయి. ఆర్టీసీ బస్సులు, రైళ్లు, ప్రైవేటు బస్సులు, ద్విచక్రవాహనాలు, కార్లు లాంటి వాహనాల్లో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. వీటిలో ప్రయాణించేవారు నగదు తీసుకెళ్లే సమయంలో జాగ్రత్త వహించకుంటే ఆ నగదు అవసరాలకు ఉపయోగపడకుండా సీజ్ అయ్యే ప్రమాదం ఉంది. ఏ వస్తువైనా సరైన ఆధారాలతో తీసుకెళ్తే ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదని అధికారులు చెబుతున్నారు.

## యువతిపై యాసిడ్ దాడి

**- ఉన్మాది అరెస్ట్**



**టీ మీడియా, ఫిబ్రవరి 15,మదనపల్లె అర్బన్ (రాయచోటి-అన్నమయ్య) :** యువతిపై యాసిడ్ దాడికి తెగబడిన ఉన్మాదిని గంటల వ్యవధిలో పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. నిందితునికి కచ్చితంగా శిక్ష పడుతుందని ఎస్పి స్పష్టం చేశారు. శనివారం అన్నమయ్య జిల్లా మదనపల్లె డిఎస్పి కార్యాలయంలో నిందితుడు గణేష్ ను ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, డి.ఎస్.పి కొండయ్య నాయుడు, సిఐలు ఎస్సైలు అరెస్టు మీడియాకు చూపించారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ %%. యువతి పై యాసిడ్ దాడి, ఆపై కత్తితో హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని గంటల వ్యవధిలో, జిల్లా దాటకుండా పట్టుకోవడం జరిగిందని, నిందితున్ని పట్టుకోవడంలో తమ పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించారని తెలిపారు. మదనపల్లె పట్టణం వైయస్సార్ కాలనీలో నివాసముంటున్న శంకారపు మురళి కుమారుడు శంకారపు గణేష్ (22) గుర్రంకొండ మండలం, నడిమికండ్రిగ పంచాయతీ, ప్యారంపల్లికి చెందిన జనార్ధన కుమార్తె గౌతమి (22) లు మదనపల్లి వెంకటరెడ్డి సిద్ధార్థ కళాశాలలో చదువుకున్నారని తెలిపారు. అప్పటినుంచి ప్రేమ పేరుతో గౌతమిని గణేష్ వేధించేవాడని, అయితే ఆమె నిరాకరించడంతో ఆమెపై కక్ష పెంచుకున్నట్లు తెలిసిందన్నారు. ఈ క్రమంలో గౌతమికి తన మేనత్త కుమారుడితో ఈనెల 7వ తేదీన నిశ్చితార్థం కాగా ఏప్రిల్ 29న వివాహం కానుంది. దీన్ని జీర్ణించుకోలేని గణేష్ తనకు దక్కని గౌతమి మరెవ్వరికీ దక్కకూడదన్న కక్షతో ఆమెపై పగ పెంచుకుని అఘాయిత్యానికి పన్నాగం పన్నాడన్నారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం యాసిడ్ కొనుగోలు చేసి గౌతమి పై దాడి చేసేందుకు శుక్రవారం ఉదయాన్నే ప్రారంపల్లికి చేరుకున్నాడని, గౌతమి ఇంట్లో ఒంటరిగా ఉండటాన్ని గమనించి ఇంట్లోకి చొరబడి ఆమెతో వాగ్వాదానికి దిగాడని తెలిపారు. ఆపై వెంట తెచ్చుకున్న యాసిడ్ ను నోట్లో పోసే ప్రయత్నం చేయడంతో ఆమె ప్రతిఘటించగా ముఖంపై చల్లాడు. అంతేకాకుండా ఇంట్లో ఉన్న కత్తితో ఆమె మెడ, గొంతు, చేతులపై దాడి చేసి చంపేందుకు ప్రయత్నించగా అమెకు రక్త గాయాలయ్యాయని చెప్పారు. తనపై గణేష్ దాడిని ప్రతిఘటించిన గౌతమి ప్రాణాలు దక్కించుకుందే కాని తీవ్రంగా గాయపడింది. గమనించిన కుటుంబ సభ్యులు బంధువులు కలిసి బాధితురాలిని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ఫిర్యాదు తీసుకున్న పోలీసులు నిందితుడు కోసం గాలింపు చేపట్టారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు సంఘటన జరగ్గా, బెంగుళూరు కు పారిపోవడానికి సిద్దంగా ఉన్న నిందితుడిని మధ్యాహ్నం 3 గంటలకు చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితుడిపై నేరం రుజువయ్యేందుకు అన్ని ఆధారాలు సేకరించామని కచ్చితంగా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. నిందితుడిని గంటల వ్యవధిలో అరెస్టు చేసేందుకు సహకరించిన డి.ఎస్.పి సీఐల ను అభినందించారు.

## బంగారం, నగదు స్వాధీనం

**- సినిమా పక్కిలో చోరీలు..**

**- రాచకొండ డీసీపీ రాజేష్ చంద్ర..**



**టీ మీడియా, ఫిబ్రవరి 15 భువనగిరి:**
రద్దీ ప్రదేశాల్లో ఉన్న వారే ఆ మహిళల టార్గెట్.. ఆదమరిస్తే అంతే సంగతులు అంతా దొచేస్తారు.. సినిమా పక్కిలో చోరీలు..రద్దీగా ఉండే ప్రదేశాలలో బస్టాండ్, బ్యాంక్ ల వద్ద పర్స్, బ్యాగ్ లను దొంగతనం చేస్తున్న అంతర్రాష్ట్ర మహిళా నేరస్థులను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని భువనగిరి టౌన్ పీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను యాదాద్రి భువనగిరి జోన్ డీసీపీ రాజేష్ చంద్ర శనివారం భువనగిరిలో ఏర్పాటు చేస్తా విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 11న భువనగిరి బస్టాండులో బస్సు కోసం వేచి చూస్తున్నా ఒక ప్రయాణికురాలి బ్యాగును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. వెంటనే గమనించిన మహిళ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందన్నారు. ఈ ఫిర్యాదు మేరకు భువనగిరి టౌన్ పోలీసులు రంగంలోకి దిగి సీసీ కెమెరాలు, అనుమానస్పద వ్యక్తులను ఆధారంగా చేసుకొని విచారణ ప్రారంభించారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం భువనగిరి బస్టాండులో విశ్వసనీయ సమాచారం మేరకు భువనగిరి బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వీరిని విజయవాడ జిల్లా రామవరపుపాడుకు చెందిన గన్నికోట దుర్గ, నక్క మంగ, వెస్ట్ గోదావరి జిల్లా చింతలకోటిగరువుకు చెందిన గండికోట లక్ష్మిలుగా గుర్తించారు. వీరిని విచారణ చేయడంతో నేరానికి పాల్పడినట్లు ఒప్పుకున్నట్లు డీసీపీ వెల్లడించారు. వారి వద్ద నుండి రూ.3,40,000/- విలువ గల (బంగారు ఆభరణాలు, నగదు) స్వాధీనం చేసుకున్నారు. వీరితో పాటు నక్క మోహన్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడన్నారు. నిందితులు గతంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక చోట్ల ఇదే తరహా నేరాలకు పాల్పడినట్లు చెప్పారు.

### నేరం చేసే విధానం..

ఈ నలుగురు వ్యక్తులు రద్దీగా ఉండే ప్రదేశాలలో అనగా బస్టాండ్, బ్యాంక్లు, రైతు బజార్ ల వద్ద చిన్న పిల్లలను వెంట తీసుకొని దొంగతనం చేస్తే ఎవరికి అనుమానము రాదనే ఉద్దేశంతో ఈ నెల 10న తొర్రురు ఎస్బీఐ బ్యాంకు వద్ద ఒక మహిళ కవర్లో డబ్బులు పెట్టుకొని బ్యాంకులోకి వెళ్తున్న క్రమంలో ఎవరికీ కనపడకుండా అడ్డుగా ఉండి ఆమె నుంచి రూ. 40 వేలు దొంగతనం చేశారు. అదే తరహాలో 11న భువనగిరి బస్ స్టాండ్ లో ప్లాట్ ఫారం వద్ద ఒక మహిళ తన పిల్లలతో కలిసి ఉండగా, ఆమె పర్స్ ని బట్టల బ్యాగ్ నుండి 5 తులాల బంగారు ఆభరణాలు రూ. 5 వేల నగదు దొంగలించారు. 13న కోరుట్ల బస్ స్టాండ్ లో ఒక మహిళ బట్టల బ్యాగు పట్టుకొని బస్సు ఎక్కుతుంటే, పక్కన నిలబడి ఎవరికీ కనపడకుండా అడ్డుండి ఆమె వద్ద నుండి 3 తులాల బంగారు ఆభరణాలు దొంగలించి యోహన్ కారులో పారిపోయారు. 14న నలుగురు వ్యక్తులు భువనగిరిలో దొంగతనం చేద్దామని కారులో వచ్చారు. కారును యోహన్ బస్ స్టాండ్ బయట నల్గొండ వైపు వెళ్ళే రోడ్డు పక్కన ఆపుకొని ఉండగా నాలుగురిని అదుపులోకి తీసుకున్నారు. క్రమంలో యోహన్ పారిపోయాడు. గతంలో రెండు రాష్ట్రాల్లో గతంలో ఈ నిందితులపై విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ, క్రిష్ణ, తూర్పుగోదావరి, కడప, ప్రకాశం, తిరుపతి, మహబూబాబాద్, జగిత్యాల, గాజువాక జిల్లాలో దొంగతనాలు చేసి జైలుకు వెళ్లినట్లు చెప్పారు. 2024 ఆగస్టు నెలలో తిరుమల టౌన్ పీఎస్ లలో పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేసి తిరుపతి జైలు కు వెళ్లి జైలు నుంచి (2025) జనవరి నెల మొదటి వారం లో బయటకు వచ్చి తిరిగి మళ్లీ దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తులను పట్టుబడడం జరిగిందన్నారు. వీరి వద్ద నుంచి భువనగిరి టౌన్ పీఎస్ కు సంబంధించి 4.2 తులాల బంగారు తాడు, 4 గ్రాముల వంకు, 4 గ్రాముల గోల్డ్ రింగ్ ను, కోరుట్ల పీఎస్ పరిధిలో తులంనర చైన్, అర్థతుల చైన్, ఆరు గ్రాముల చెవి దిద్దులు, 0.8 గ్రాముల లాకెట్, తొర్రురు పీఎస్ కు సంబంధించి రూ. 20 వేలు, గాజువాకకు సంబంధించి 4 తులాల గోల్డ్ చైన్ ను రికవరీ చేసినట్లు డీసీపీ వెల్లడించారు. ఈ కేసులో భువనగిరి ఏసీపీ రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో చాకచక్యంగా వ్యవహరించిన పట్టణ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, ఎస్ఐ కుమార స్వామి, సిబ్బందిని అభినందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పట్టణ పీసీలు రమేష్, కొండారెడ్డిలు పాల్గొన్నారు.

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
T MEDIA టి-మీడియా సామాజికం... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper.www.tmedia.net.in YouTube facebook



### రాహుల్ గాంధీతో

## సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**-ప్రధాని మోదీని వ్యక్తిగతంగా తిట్టలేదు**

**- ప్రధానిపై చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చిన సీఎం**

**టీ మీడియా, ఫిబ్రవరి 15,ఢిల్లీ :** ప్రధాని మోదీని తాను వ్యక్తిగతంగా తిట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధానిని కించపరిచేలా మాట్లాడలేదన్నారు. వ్యక్తిగతంగా, పదవి పరంగా కించపరచలేదని వివరణ ఇచ్చారు. కేవలం మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే అన్నానని, మోదీ పుట్టకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నానని వివరించారు. తాను చేసిన వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారని తెలిపారు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలని సవాల్ విసిరారు. దిల్లీలోని టెన్ జన్‌పథ్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, మంత్రివర్గ విస్తరణపై రాహుల్ గాంధీతో చర్చించలేదని చెప్పారు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తామన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై కమిషన్ అధ్యయనం చేస్తోందని సీఎం వివరణ ఇచ్చారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో రాజకీయ జోక్యం లేదన్నారు.కులగణన అమలుకు కమిటీ లేదా కమిషన్ : ఏకసభ్య కమిషన్ నివేదికను యథాతథంగా అమలు చేస్తామని వెల్లడించారు. కులగణన అమలుకు కమిటీ లేదా కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆ కమిటీ లేదా కమిషన్ ఇచ్చే నివేదికను చట్టరూపంలోకి తెస్తామని మాటిచ్చారు. ప్రత్యేక అసెంబ్లీ సెషన్ పెట్టి చట్టరూపంలోకి తెస్తామన్నారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రమూ కులగణన చేయలేదని, తెలంగాణ కులగణన దేశానికే రోడ్‌మ్యాప్ అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రాహుల్ గాంధీతో భేటీ, మీడియాతో ఇష్టాగోష్ఠి ముగిసిన అనంతరం సీఎం రేవంత్ హైదరాబాద్ బయలుదేరారు.




## ఎనిమీ ప్రాపర్టీస్ లెక్క తేల్చాలి

### -బండి సంజయ్ ఆదేశం

**టీ మీడియా, ఫిబ్రవరి 15 ,హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణలో కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా(సెఫీ) సంరక్షణలో ఉన్న శత్రు ఆస్తులకు సంబంధించి మార్చి నెలాఖరులోపు రికార్డుల పరిశీలన, గ్రౌండ్ సర్వే పూర్తి చేసి లెక్క తేల్చాలని కేంద్రం హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ బేగంపేటలోని హోటల్ టూరిజం ప్లాజాలో రాష్ట్రంలోని హైదరాబాద్, రంగారెడ్డి, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లో ఉన్న ఎనిమీ ప్రాపర్టీస్(అంటే దేశ విభజన జరిగిన తర్వాత భారత్ నుంచి విడిపోయి పాకిస్థాన్, చైనా వెళ్లిపోయిన వారి ఆస్తులు వివరాలు)పై కేంద్రమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, తొలుత రంగారెడ్డి జిల్లాలోని ఎనిమీ ప్రాపర్టీస్‌పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కొత్వాల్‌గూడ, మియాపూర్ పరిధిలో ఉన్న వందలాది ఎకరాల ఎనిమి ప్రాపర్టీస్‌పై పురోగతి ఏంటని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సర్వే నంబర్ల వారీగా పురోగతిని వివరించారు. కొన్ని స్థలాలు అన్యాక్రాంతమయ్యాయని, మరికొన్ని చోట్ల రైతులు ఆక్రమించుకున్నారని తెలిపారు.

### నెలాఖరులోగా సర్వే పూర్తి

ఏళ్ల తరబడి పొజిషన్‌లో ఉన్న రైతులకు అన్యాయం జరగకుండా, అదే సమయంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. మార్చి నెలాఖరులోపు సర్వే, రికార్డుల పరిశీలన పూర్తి చేసి నివేదికను అందించాలని బండి సంజయ్ సూచించారు.

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎనిమీ ప్రాపర్టీస్‌పై సమీక్ష నిర్వహించాం. వాటికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నాను. హైదరాబాద్, రంగారెడ్డి, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లో ఉన్న ఎనిమీ ప్రాపర్టీస్‌పై వివరాలను అధికారులను అడిగితే, చాలా ప్రాంతాల్లో ఈ భూములను ఆక్రమించుకున్నారు. మరికొన్ని చోట్ల అనేక సమస్యలు వచ్చాయి. ఈ ప్రాపర్టీస్‌పై మార్చి నెలాఖరులోపు సర్వే, రికార్డుల పరిశీలన పూర్తి చేసి నివేదిక అందించాలని అధికారులను కోరాం అని బండి సంజయ్‌వెల్లడించారు.

### ముస్లింలను బీసీలలో కలిపితే ఒప్పుకోదు

ఆ తర్వాత హైదరాబాద్‌లో జరిగిన ఓ సమావేశంలో పైరవీలు, నకిలీ పత్రాలు లేకుండా ఉద్యోగాలు ఇస్తున్నామని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. 10 శాతం ఉన్న ముస్లింలను బీసీల్లో కలిపితే కేంద్రం ఒప్పుకోదని స్పష్టంగా చెప్పారు. బీసీలను 51 శాతం నుంచి 46 శాతానికి తగ్గించారని మండిపడ్డారు. ముస్లింలకు కాంగ్రెస్ ప్రభుత్వమే మద్దతు ఇస్తోందని ఆరోపించారు. 10 శాతం ముస్లింలను తీసుకొని వస్తే కేంద్రం ఒప్పుకుంటుందని వివరించారు. హిందువుల జనాభా తగ్గించి ముస్లిం జనాభా పెంచి చూపిస్తున్నారని బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.